50th Year of Publication    స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No H. NL. 18    విడిప్రతి 50 పైసలు    శుక్రవారం 10-10-1980

హల్లో!
మీరు పెండ్లి గుడ్డలు ఎక్కడకొనాలని
ఆలోచిస్తున్నారు?
నా పెండ్లికి ఈ కోకే
నెల్లూరి కాపువీధిలోని
విమల్ శిల్క్ హౌస్
లో కొన్నాను.
మీరు ఒక్కసారి ఆ షోరూంకు
వెళ్ళి చూడండి!
వారు అందమైన డిజైన్ల "విమల్"
మిల్లు నుండి ప్రత్యేకముగా పెండ్లిళ్ళ
కొరకే తెప్పించియున్నారు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51    సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి    సంచిక 41

రామా స్టీల్స్
(హోల్ సేల్ ఇనుప వ్యాపారులు)
ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద
నెల్లూరు-3 ఫోన్ : 2017
రెసి : 2027
అన్నిరకముల ఇనుపసామానులు
విక్రయించబడును.
మరియు మా అనుబంధ సంస్థ
సౌత్ ఈస్ట్ కోల్ కంపెనీ ద్వారా
రాతిసి బొగ్గు (కోల్) కొరకు
మమ్ములను సంప్రదించండి

# అంజయ్యేది అనుమానమే!
# జనార్దనరెడ్డి ప్రయత్నం విఫలమే!
# ఎన్నిక రేపే; ఐనా అయోమయమే!

మా రాజకీయ పరిశీలకుడు

లక్ష్మీనారాయణసింగ్ ఈరోజు (10 తేది) సాయంత్రానికే హైదరాబాదు చేరుకుంటారంటున్నారు. నాయకుని ఎన్నిక రేపే (11 తేది) జరుగుతుందంటున్నారు. కాని ఈరోజువరకు పార్టీసమావేశం నోటీసుకూడా ఎవ్వరికీ అందలేదు. ముఖ్యమంత్రి డాక్టరు చెన్నారెడ్డిగారు అదెంతవని అంటున్నారనుకోండి!

ఎన్నిక రేపంటున్నా, ఈక్షణంవరకు అభ్యర్థి ఎవరైంది బయటకు పొక్కనే లేదు. అదీకాక చెన్నారెడ్డిగారి రాజాపలుకులు, పార్టీకార్యదర్శుల ప్రకటనలు, 9 తేది సాయంత్రం తారనాకలోని తన సౌధంలో ముఖ్యమంత్రి ఏర్పాటుచేసిన తన అనుకూలురైన పార్టీసభ్యుల సమావేశం-ఇవన్నీచూస్తుంటే అనుమానం కలుగుతున్నది. పార్టీలో తనకుమెజారిటీ వుందని ముఖ్యమంత్రి చెప్తున్నాడు, సమయంవస్తే రుజువుచేయగలననికూడా అంటున్నాడు. 11 తేది సమావేశంసంగతి తనకు తెలియదంటున్నాడు; అసమ్మతీయులు ఏకువర్గాలుగా చీలిపోయారంటున్నారు. ఈ సమయంలో ఈప్రకటనల ఉద్దేశ్యమేమిటి? గందరగోళం సృష్టించడమా? అసమ్మతీయులను బెదిరపెట్టి తనవైపుకులాగుకోవడమా? నాయకత్వ ఎన్నికకు అడ్డుపడడమా? మొత్తానికి ఏదో ఎత్తుగడ వుంది

—కొరవ 12వ పేజీలో

మా ఖాతాదార్లకు

## విజ్ఞప్తి

కాఫీ బోర్డువారు కాఫీగింజలమీద కనీసపు ధరలను పాత రేట్లమీద 26-9-80 తేదినుండి కిలోఒకటికి రూ. 1.40 నుండి రూ. 2.00 వరకు పెంచినందువలన 10-10-80 వ తేది నుండి మా కాఫీపొడి రేట్లను ఈ విధముగా మార్పుడమైనది. కనుక ఖాతాదార్లు గమనించవలసినదిగా కోరుచున్నాము.

| | | |
|---|---|---|
| స్పెషల్ డీలక్స్ ప్యూర్ కాఫీపొడి 1కిలో | రు | 21-00 |
| స్పెషల్ ప్యూర్ కాఫీపొడి | ,, | 20-00 |
| ప్లాంటేషన్ కాఫీపొడి [ప్యూర్] | ,, | 18-00 |
| రెడ్‌లేబిల్ కాఫీపొడి | ,, | 18-00 |
| హోటల్ బ్లెండెడ్ కాఫీపొడి | ,, | 15-00 |
| డీలక్స్ ఫ్రెంచి కాఫీపొడి | ,, | 16-00 |
| ఫ్రెంచి కాఫీపొడి 1000 గ్రా | | 13-30 |
| 500 గ్రా | | 6-80 |
| 250 గ్రా | | 3-50 |
| 100 గ్రా | | 1-50 |
| 50 గ్రా | | 0-75 |

# నిర్మల కాఫీవర్క్సు

ట్రంకురోడ్డు – నెల్లూరు-1
ఫోన్సు: 280, 886

# ఆంధ్ర నాటక రంగస్థలంమీద 'కబీరు'గా జీవించి, తనకుతానేసాటి అనిపించి అజరామరఖ్యాతి నార్జించిన అసాధారణ ప్రజ్ఞాధురీణుడు

# పర్వతరెడ్డి రామచంద్రారెడ్డి

❀❀❀ శత జయంతి సంస్మరణ ❀❀❀

## "కహెూ....."

అనన్యసాధారణంగా, అనుకరణ దుస్సాధ్యంగా, మధురగంభీరంగా వినవచ్చిన ఆ పిలుపుతో ఆంధ్రనాటకరంగం ఒక్కసారి పులకించిపడింది. ఎక్కడిదా పిలుపు! ఎవరిదాకంఠం!



పర్వతరెడ్డి రామచంద్రారెడ్డి

అప్పటికే 'భక్తరామదాసు' నాటకాన్ని ఎందరో మహాజనులు, ఎన్నోవందలపర్యాయాలు ప్రదర్శించారు. అప్పటికే ఆంధ్ర నాటక ప్రేక్షకులకి రామదాసు, కబీరు చిరపరిచితులు. అలాంటి ఆంధ్రనాటక రంగస్థలంమీద పర్వతరెడ్డి రామచంద్రారెడ్డి గారు పాదం మోపేదాకా 'భక్తరామదాసు'-ఇంకా కచ్చితంగా చెప్పాలంటే, రామదాసు నాటకంలోని భక్తకబీరు పాత్రకు గుర్తింపే కాదు, రాణింపుకూడా రాలేదు. రామచంద్రారెడ్డిగారితోనే కబీరు, కబీరుతోనే రామచంద్రారెడ్డి తెలుగు నాటకరంగంమీద చిరంజీవులయ్యారు.

పర్వతరెడ్డి రామచంద్రారెడ్డిగారి శతజయంతి సంవత్సరమిది. బళ్ళారి రాఘవాచారి అంతటి ప్రాతవస్మి శతజయంతే ఏస్సారంగా, విస్తృతంగా జరుగుతుండడం చూసినప్పుడు, ఇక రామచంద్రారెడ్డిగారి శతజయంతిని ఎవరూ పట్టించుకోవకపోవడం ఏ మంత విచారించవలసిన విషయంగా కనబడదు ఏమైనా, ఎవరు జరిపినా ఎవరు జరపకున్నా, ఆయన శతజయంతి ఆంధ్ర నాటకాభిమానులందరికీ-ప్రత్యేకించి నెల్లూరీయులకు-సంస్మరణ యోగ్యం.

పర్వతరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టిన తేదీ నెల వగైరా వివరాలు లేవుగానీ, సంవత్సరం మాత్రం 1880. కోవూరు తాలూకా ఇందుపూరు గ్రామంలో మూకలపాటి వారింట పుట్టిన రామచంద్రారెడ్డిని, చిన్ననాటనే ఆయన పెదతల్లి పర్వతరెడ్డి సుబ్బులక్ష్మమ్మ దత్తత తీసికొని, అల్లూరుకు చేర్చుకొంది. అందువల్ల మూకలపాటి రామచంద్రారెడ్డి పర్వతరెడ్డి రామచంద్రారెడ్డి అయ్యారు; నాటకరంగంమీద 'అల్లూరు రామచంద్రారెడ్డి'గా ప్రసిద్ధులయ్యారు.

రామచంద్రారెడ్డిగారు చదివింది మెట్రిక్యులేషన్‌వరకే అయినా సంస్కృతం శ్రద్ధగా అధ్యయనం చేశారు; రామాయణ మహాభారతాది కావ్యాలు చదివారు. మంచి గంభీరమైన శ్రావ్యమైనగాత్రం ఆయనది. సంగీతంమీద వల్లమాలిన అభిమానం. రామాయణ మహాభారతాల్లోని పద్యాలు భావరాగయుక్తంగా పాడివినిపిస్తుండేవారు. ఒకవైపు వ్యవసాయం మరొకవైపు సంగీత సాధన. వేమూరు కృష్ణయ్య, అద్దంకి వెంకటరమణయ్య అనే సంగీత విద్వాంసుల్ని అల్లూరికి పిలిపించుకొని సంగీతసాధన చేశారు.

ఈ సంగీతాభిమానమే ఆయన్ను నాటకరంగంవైపు మరలింపజేసింది. 1918 లో ఆయన అల్లూరులో శ్రీకృష్ణవిలాసపసభ అనే నాటకసమాజం స్థాపించి, తొలిసారిగా 'విషాద సారంగధర' ప్రదర్శించారు. ఆ నాటకంలో ఎందువల్లనో ఆయన ఏపాత్రా ధరించలేదుకానీ, సూత్రధారుడుగా (ఏ నాటక ప్రదర్శనకూడా ఆయనే సూత్రధారుడు) రంగస్థలంమీద ప్రవేశించి ఒకనాందిపద్యంచదివారు. ఆపద్యం చదవడానికి గజగజలాడిపోయానని, ఒళ్ళంతా చెమటలుపట్టేసిందని ఆయన అప్పుడప్పుడూ నవ్వుతూ చెప్తుండేవారు.

ఏమైతేనేం, ఆ నాందీపద్యమే రామచంద్రారెడ్డిగారి మహోజ్జ్వల నాటక జీవితానికి నాందివాచకమైంది. తర్వాత కొన్నాళ్ళకు 'చిత్రనళీయం'- ఇందులో రామచంద్రారెడ్డిగారు ప్రధానపాత్రధారి; నలుడుగా, బాహుకుడుగా ఆయన చాలా గొప్పగా నటించారు. "చిత్రనళీయం" విజయవంతం కావడంతో నాటకకళపట్ల రామచంద్రారెడ్డిగారి ఉత్సాహం ఇనుమడించినట్లుంది; కృష్ణవిలాససభ ఆధ్వర్యాన వరసగా నాటకాలు ప్రదర్శించడానికి పూనుకున్నారు. 'రామదాసు' వేశారు;

—తరువాయి 8 వ పేజీలో



కబీరుగా పర్వతరెడ్డి రామచంద్రారెడ్డి

ఆర్. ఓ. సి. నెం. 13/80 తేది 3-10-80

చెన్నూరు గ్రామపంచాయితి

## టెండరు నోటీసు

తే 22—10—80 ది గూడూరు తాలూకా చెన్నూరు గ్రామ పంచాయితి కార్యనిర్వహణాధికారిచే గని, వారి అనుమతిపొందిన వారిచే గాని సాయంత్రం 3-00 గంటలకు యీ దిగువ నుదహరింపబడిన వివరములకు సీల్డు టెండర్లు స్వీకరింపబడును అదే రోజు టెండర్లు టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలిసికొనవలెను.

| వ. నెం. | వివరము | ధరావత్తు |
|---|---|---|
| 1. | చెన్నూరు గ్రామ పంచాయితీ ఉపయోగార్థము 1980-81 సంవత్సరమునకు ధవళ వారిగా 40 లు ట్యూబ్ లైట్లు మరియు 4' ట్యూబ్‌లైట్లు సప్లయి చేయుట మైనర్, ట్రాన్సిస్టర్ ల్యాంపులు ఆథరైజుడ్ డీలర్సు నుంచి మాత్రమే | రూ. 100/- |
| 2. | చెన్నూరు గ్రామపంచాయితీ ఉపయోగార్థము 1980-81 సంవత్సరమునకు స్టేషనరీ సామానులు సప్లయి చేయుట. | రూ. 25/- |

యం. రమణయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
చెన్నూరు గ్రామ పంచాయితి.
గూడూరు తాలూకా, నెల్లూరు జిల్లా.

పర్వతరెడ్డి రామచంద్రారెడ్డిగార్ని గూర్చి బళ్లారి రాఘవాచారి

# "మా రెడ్డి గారు"

"పర్వతనేని (రెడ్డి) రామచంద్రారెడ్డిగారి అస్తమయంతో ఆంధ్రకళాకాశంనుండి తేజస్వంతమైన ఒక నక్షత్రం రాలి క్రిందపడిపోయింది. రామచంద్రారెడ్డిగారిది "రెడ్డిగారు" అని అభిమానంగా నేను పిలుచుకుండే పేరు. రెడ్డిగారి గాత్రం నిండైనది. ప్రతిపేయంగా వుండేది. వారి పాట శ్రోతల హృదయాలను తాకేది. వారి మూర్తి గంభీరంగా వుండేది. వారి అభినయం భావద్యోతకమై వర్ణనాతీతంగా వుండేది. వీటన్నిటినీ మించినది, విశాలమైన అకళంకమైన వారి హృదయం. మహారాజులకు వుండదగిన హృదయం, మా రెడ్డిగారి హృదయం. ప్రేమతొణకని హృదయం లేనిదే ప్రేమించదగిన శక్తిజ్ఞాని కాలేదని విశ్వసించేవాణ్ణి నేను. మారెడ్డిగారి హృదయంలో ప్రేమ ఖర్లి ప్రవహించుతుండేది. కరుణ పైకుబుకుతుండేది.

నాటకరంగంమీద వారి సాన్నిధ్యం పరమ సుఖదాయకంగా నేనెప్పుడూ భావించేవాణ్ణి. కబీరుపాత్ర ధరించి వారు రంగంమీదనిలిస్తే, రామదాసు పాత్రను నటిస్తున్నట్లు నేనెప్పుడూ భావించలేదు.

పర్వతరెడ్డి
రామచంద్రారెడ్డిగారి
మరణానంతరం
1937 జులై 28 తేది
"జమీన్ రైతు"లో
బళ్లారి రాఘవ
రాసిన వ్యాసం

మెల్లగా నా చెవిలో వారు 'తారకమంత్రం' ఊదినప్పుడు అదేదో అలౌకికమైన, దివ్యమైన నిరతిశయానందం అనుభవించేవాణ్ణి. వారి (కబీరు) పాదాలమీద సాష్టాంగ పడ్డప్పుడు, నా తనువు పూతమైందనీ, నా జన్మ ధన్యమైందనీ భావించేవాణ్ణి.

గురుదెవ్వరు? శిష్యుదెవ్వరు? (కౌన్ గురు, కౌన్ చేలా?) అనే ఈ రెండు మాటలు అకలుషభావ గాంభీర్యంతో వారి హృదయాంతరాళం నుండి వెలువడేవి. కబీరు పేరుచెప్పితే మారెడ్డిగారినే చెప్పాలి ....అద్వితీయులు వారు. అలాంటి వారిని మళ్ళీ నేను చూడగలనా!

పక్కన ప్రాంప్టర్ వుంటేనేగాని, రంగంమీద రెడ్డిగారి నోటి పదిలేదికాదు. సుబ్బరాఘవయ్య (రెడ్డిగారి స్వంత ప్రాంప్టరు) లేకపోతే, మా రెడ్డిగారు నటించవిఎంచుకునేవారే కాదేమో. ప్రాంప్టరు ముందందుకోవలసిన ముక్కకోసం తాను 'వైర్‌లెస్ మెసేజ్' పంపటం ప్రేక్షకులు తెలుసుకునే వ్యవధి లేకుండా, మారెడ్డిగారు నరాసరి సంగీతంలోకి దిగిపోయి, గంధర్వుడిలా గానం చేస్తూ, ఆ స్వర్గీయగానంలో ప్రాంప్టర్‌ను, వాద్యగాండ్లను సభ్యులందరినీ ముంచివేసే

—తరువాయి 11 పేజీలో



నార్తుమోపూరు ఆర్. కె. చారిటీస్‌వారు కడప కోటిరెడ్డిగారి అధ్యక్షతన ఒకనాడు కబీరు పర్వతరెడ్డి రామచంద్రారెడ్డిని సన్మానించింది ఏసంవత్సరమైందీ తెలియడంలేదు. ఒక్క ఆర్. కె. చారిటీసేకాదు, ఆనాడు ఆ ఒలిపిన కబీరుకు అన్నిచోట్ల అటువంటి గౌరవ స్థానమే వుండేది. నార్తుమోపూరు సన్మానం సందర్భంలో తీయబడిన ఛాయా చిత్రం.

మొదటి వరుస- ఎడమనుండి: ఆర్. ఎల్. రెడ్డి, తూరబోలు రామచంద్రారెడ్డి, సుంకు శ్రీరాములు, మద్రాసీయుడు, కో-ఆపరేటివు రిజిస్ట్రారు నాయుడు, బొజకా గోవిందురెడ్డి, మేనకూరు దశరథరామ రెడ్డి, కడప కోటిరెడ్డి, పర్వతరెడ్డి రామచంద్రారెడ్డి, వాకాటి వీరారెడ్డి, బొజకా పట్టాభిరామరెడ్డి, దీపాల పిచ్చయ్యశాస్త్రి, పొన్నలూరు వెంగారెడ్డి, సిద్దవరపు రామలింగారెడ్డి.

రెండవ వరుస: ఎడమనుండి: రెండోవారు మరుపూరు కోదండరామరెడ్డి, రేబాల దశరథరామరెడ్డి, బెజవాడ వెంకటకృష్ణారెడ్డి, రేబాల చినసుబ్బరామరెడ్డి, పొన్నలూరు వీరరాఘవరెడ్డి, సుబ్బయ్య (కావలి) కోదండరామరెడ్డి (ఈతముక్కల), రేబాల కృష్ణారెడ్డి, ఆడపాల వెంకటకృష్ణారెడ్డి, చివరి ముగ్గురు ఎవరైందీ తెలియదు.

మూడవవరుస- ఎడమనుండి ఏడవవారు ఏ. సి. సుబ్బారెడ్డి.

## 50 ఏండ్లనాడే అఖిలాంధ్ర ఖ్యాతిగాంచిన నటశేఖరుడు

# కబీర్ - పర్వతరెడ్డి రామచంద్రారెడ్డి

నెల్లూరు అరవై, డెబ్బై ఏండ్లుగా నాట్య రంగాన పేరుపొంది ఉన్నది. కళాప్రపూర్ణ వేదం వెంకటరాయశాస్త్రి ఇక్కడ ఈ కళకు కులపతులనవచ్చు. వారి ఆంధ్రి భాషాభిమాని సమాజం- నటసార్వభౌమ

### డాక్టరు మరుపూరు కోదండరామరెడ్డి

కందాడై శ్రీనివాసాచా (ర్య స్వా మి అయ్యంగార్) నాగరాజరావు, తూరగురి పాటి వరదరావు (వై. వి. రావు) మొద లైనవారిని ప్రకాశింపజేసినది. ఆంధ్రసభ- రాయప్రోలు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసా వారి మొదలై నవారిని రంగాన నిలబెట్టినది.

వై. వి. రావు తర్వాత సినిమాకు ఎక్కినారు.

వీరందరు మహానటులై సింహపురి నాట్యరంగఖ్యాతిని వెలయింపజేసినా- వీరి పేరు పెన్నదాటి పైకిపోలేదు. కాని, కబీరురెడ్డి అని పిలవబడిన అల్లూరు, పర్వతరెడ్డి రామచంద్రారెడ్డి పేరు- అటు తెలంగాణా, ఇటు తెనుగునాట అంతా పండు వెన్నెలవలె ప్రకాశించినది. నాగరాజరావు, వై. వి. రావు తర్వాత ప్రసిద్ధికెక్కినారు. దళ్వారి రాఘవ-పర్వతరెడ్డి ఒకే ట్రూపుగా పర్యటించి కీర్తి ధ్వజమెత్తినారు.

### అమెటూర్

అమెటూర్ (Amateur) అవ్యవసాయ వ్యాసంగులుగా, నెల్లూరువారు లెక్కింప దగినవారు. ఇదిగాక వీరందరు మంచి ఉద్యోగాలలో ఉండిన విద్యాధికులు- ఇది వీరి ప్రత్యేకమైన స్థాయి (స్టేటస్). ఇక కబీరురెడ్డి జిల్లాలో అంధుకోటి ప్రాబల్యం భూస్థితి, ఐశ్వర్యం- కుటుంబ గౌరవం గలిగి, నాట్యరంగానికి ఒక అపూర్వ శోభను, ప్రతిష్ఠను గూర్చినారు. ఏటేటా వేలతరబడి సొంతడబ్బును వెచ్చించి, తోడి నటకులను, ట్రూప్‌ను పోషించినారు. దీనికిగా ఈ రెడ్డి కాస్తైనా కానుకగా తాకి ఎరుగరు.

ఈ భూమికలో పర్వతరెడ్డి రామచంద్రారెడ్డి నాట్యరంగ విహారాన్ని రవ్వంత చెప్పుకొందాం.

### తూర్పునాటి రెడ్ల సంప్రదాయం

నెల్లూరు తూర్పునాటి(నాగర్త పాల్పన) గ్రామాలలో రెడ్ల, చాలా కుటుంబాలలో విద్యాగంధమెరిగి పెద్ద పుస్తకాయి చేత భారతం అనబడుతుండిన భారతాది ఇతి హాసాలు, మనుచరిత్రాది ప్రబంధాలు చదివి ఒక సాంస్కృతిక వాతావరణాన్ని కల్పించి ఉండినారు; దీనికి బ్రాహ్మణ పండితులు ఎంతో సహాయకారులుగా ఉండినారు. ఇందు ఇంకొక విశేషం- ఈ సరస్వతి, చాలా సంసారాలలో స్త్రీలకు గూడ అబ్బించినది. ఈ చదువుకొన్న పురుషులు గ్రామ చావళ్ళలో పెద్ద పుస్తకాలు చదివి చెప్పితే, స్త్రీలు తమ ఇండ్లలో

—కొరవ 7 పేజీలో

•••

### శ్రద్ధాంజలి



సమయం రుక్మిణమ్మ

నవాబుపేట గ్రా. - రాపూరు తా॥

మంచిని పంచి మా మనస్సులో నిల్చిన మూర్తి 3-10-80 తేది మాకు దూరమై పరమాత్మకు చేరువైనది.

ఆమె ఆత్మశాంతికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

బొన్నా వీరాస్వామినాయుడు, (అల్లుడు) బొన్నా యోగాంబ (కుమార్తె)
బొన్నా రామలక్ష్మి, బొన్నా విష్ణువందన, బొన్నా వంశీకృష్ణ.
మనుమరాండ్రు, మనుమడు.


## మాంసాహారులకు చక్కని అవకాశం

ఈ రోజు నుండి ప్రతిరోజూ

ఉదయం 5 గం॥ నుండి రాత్రి 8 గం॥ వరకు
నెల్లూరు సుబేదారుపేట విజయమిల్క్ పార్లర్ ఎదురుగా
గన్నవరం బేకన్ ఫ్యాక్టరీవారి

-సీమ పంది మాంసము
-బ్రాయిలర్ కోడి మాంసము
-ఫారం కోడి మాంసము
-బ్రతికిన కొరమేను చేపలు

అమ్మబడును

మన వూరిలోని మాంసాహారులందరూ ఈ చక్కని అవకాశమును వినియోగించుకోమని ప్రార్థన.

## జయ విజయ-దేవి ఏజెన్సీస్

విజయ మిల్క్ పార్లర్ ఎదురుగా
సుబేదారుపేట - నెల్లూరు.

# మళ్లీ రాజారాం పేరు?

[మొదటి పేజీ తరువాయి]

తీరాలి. అంతవరకే 11 తేది సమావేశం పట్ల అనుమానం కలుగుతున్నది.

కాని అసమ్మతీయులుమాత్రం 11 తేది కొత్త నాయకుని ఎన్నిక జరిగితీరుతుందనే నమ్మకంతోనే వున్నట్లున్నారు. పెండ్లి బాజామే: పెండ్లి ముహూర్తం నిర్ణయమైంది. కాని పెండ్లికొడుకు ఎవరైందీ మాత్రం తెలియడంలేదు.

నాయకుడుగా అంజయ్య జవాబు దాయమైపోయినట్లుగా వార్తలు వచ్చాయి; ఢిల్లీకి పోయిన రాజారాం 'సహకరించు' అనే అధిష్టానవర్గం సందేశంతో ఆకడదిగి హైదరాబాదు చేరుకున్నారు. అంజయ్య 10 తేది హైదరాబాదు వస్తున్నారని వార్త వచ్చింది. దాంతో అంజయ్య నాయకత్వంలో అనుమానం లేదనుకున్నారు. కాని నిన్న నేడు వినబడడం, ఆయన ది అనుమానంలో పడిపోయిందని అంజయ్య పక్షంగా ఒక ప్రతినిధివర్గం ఇందిరాగాంధీని కలుసుకున్నదని, నాయకత్వం విషయంలో తాను చివవలసింది ఏమీలేదని ఆమె వారికిచెప్పి పొగనంపిందని ఒక వదంతి. అంజయ్య పేరు ఖరారైవుంటే, మళ్ళీ రాయబారం పంపవలసిన అవసరం ఏమిటి?

అదీకాక అంజయ్యకు వ్యతిరేకంగా పనిచేసే శక్తులుకూడా కొన్ని వున్నట్లున్నాయి. అవి చురుగ్గా వ్యవహరిస్తున్నట్లున్నాయి. అంజయ్య వెనుకబడిన వర్గాలకు చెందినవాడని అందరి అభిప్రాయం. కాని కాపురెడ్డినని పూర్వం ఎప్పుడో అంజయ్య ఒక అఫిడవిట్ ఇచ్చివున్నాడట. ఆయన వ్యతిరేకులు ఇప్పుడు దాన్ని ఇందిరాగాంధీ ముందు పెట్టారని అసమ్మతివర్గం నుండి తెలుస్తున్నది. అదీగాక, మొన్న హైదరాబాదు వచ్చినప్పుడు అంజయ్య కాబోయే నాయకుడుగా అభినందన విందులు స్వీకరించడం, తన మద్దతుదారులకు తాను విందుచేయడం జరిగిందట. అగ్రనాయకత్వం దాన్ని ఆక్షేపణగా తీసుకున్నదంటారు. ఇటువంటి వ్యతిరేకాంశాలు మరి కొన్ని వుండవచ్చు. అందువల్లనే అంజయ్య అభ్యర్థిత్వం అనుమానంలో పడిందంటున్నారు

రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డి చాలాపెద్ద ప్రయత్నం చేస్తున్నాడని, భూమ్యాకాశాలను కదలిస్తున్నారని మరొక వార్త. ఆయనకూడా ఒక డెలిగేషను ప్రధాన మంత్రివద్దకు పంపాడని, అంజయ్య ప్రతినిధి వర్గానికి వచ్చిన జవాబే, వీరికీ వచ్చిందని హైదరాబాదులో అనుకుంటున్నారు. హైదరాబాదునుండి మంత్రులు రంగారావు, పద్మనాభరాజు, నెల్లూరు శాసనసభ్యులొకరు హుటాహుటిగా ఢిల్లీ పోయారట. ఎందుకైందీ తెలియడంలేదు. ఏమైనా జనార్ధనరెడ్డిగారి ప్రయత్నం కూడా విఫలమైందని, నాయకత్వం ఆయనకు వచ్చే ప్రశ్నేలేదని అంటున్నారు.

మరి ఇక ఎవరు? అనూహితుడైన ఒక వ్యక్తి వరించవలసివస్తుందని వూహ. అత నెవరైందీ ఎవరి వూహకూ అందడంలేదు. రాజారాం తన ఆశ వదులుకొని ఢిల్లీనుండి తిరిగివచ్చారు. కాని నిన్న నేడు ఆయన్ను చూస్తుంటే కొత్త ఆశలు చిగురించినట్లు కనపడుతుంది. నాయకత్వంరేసులో తిరిగి ఆయన పేరుకూడా ప్రవేశించిందని, ఆయనకు అవకాశాలు మళ్ళీ మెరుగైనాయని తాజాగా చెప్తున్నారు. ఆధారమేమోమరి!

ఎన్నిక రేపే: అయినా అయోమయంగా అగమ్యగోచరంగా వుంది పరిస్థితి! ఏది జరిగినా ఆఖరి నిముషంలోనే జరగాలి, ఏమి జరిగేది చెప్పగలవారేలేరు!

★




# శ్రీ రాజరాజేశ్వరి
## పంచమీ నవరాత్రి మహోత్సవం

దర్గామిట్ట : : నెల్లూరు.

నెల్లూరు దర్గామిట్టలోనున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానమునందు నవరాత్రి మహోత్సవములు ఈనెల 10—10—80 తేది నుండి 18—10—80 తేది వరకు ప్రతిదినం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు పూజలు జరుపబడును. భక్తులెల్లరు ఈ మహోత్సవములో పాల్గొని శ్రీ అమ్మవారి కటాక్షములకు పాత్రులగుదురని ప్రార్థించుచున్నాము.

★ కార్యక్రమములు ★

| తేది | వారము | తిధి | అలంకారము | ఉభయకర్తల పేర్లు |
|---|---|---|---|---|
| 11-10-80 | శనివారము | విదియ | భవాని అలంకారము | డా॥ మధుసూదనరెడ్డి, శ్రీమతి రజని (అమెరికా వాస్తవ్యులు) |
| 12-10-80 | ఆదివారము | తదియ | మీనాక్షి అలంకారము | శ్రీ దేవిరెడ్డి రాఘవరెడ్డి, ల్యాండ్ లార్డు |
| 13-10-80 | సోమవారము | పంచమి | అన్నపూర్ణ అలంకారము | శ్రీ యం గోపాల్‌నాయర్, అంబికా మోటార్ వర్క్స్ |
| 14-10-80 | మంగళవారము | షష్ఠి | గజలక్ష్మి అలంకారము | శ్రీ రాజరాజేశ్వరి హోటల్, దర్గామిట్ట. |
| 15-10-80 | బుధవారము | సప్తమి | కాశీ అలంకారము | శ్రీయుతులు పి. కె. దొరస్వామినాయుడు, సుందరరాజులు అండ్ కో నెల్లూరు. గంగిశెట్టి అనసూయమ్మ లక్ష్మీపురం, నెల్లూరు. |
| 16-10-80 | గురువారము | అష్టమి | సరస్వతి పూజ | శ్రీ యన్. గోపాలరెడ్డి, ల్యాండ్ లార్డు, (రామమూర్తినగర్) |
| 17-10-80 | శుక్రవారము | నవమి | మహిషాసురమర్దిని మహానివపూజా పూర్ణాహుతి. | శ్రీమతి ఆనం అమ్మణమ్మగారు, ప్రొ॥ రంగమహల్. |
| 18-10-80 | శనివారము | దశమి | శ్రీ రాజరాజేశ్వరి అలంకారము సమ్మి పూజ, పార్వేట, | శ్రీ జి. గోపాలయ్యగారు, హోటల్ మురళీకృష్ణ. |

★ హరికథలు ★

| తేది | | కథకులు | ఉభయకర్తలు |
|---|---|---|---|
| 11-10-80 | సా॥ 6-30 గంటలకు | వినుకొండ శ్రీ రామదాసు భాగవతార్ | శ్రీ పి. కె. దొరస్వామినాయుడు. |
| 12-10-80 | ,, | ,, | శ్రీ వెంకటేశ్వరరావు East India Tobbaco co. |
| 13-10-80 | ,, | ,, | శ్రీ యం. గోపాలనాయర్, అంబికా మోటార్ వర్క్స్. |
| 14-10-80 | ,, | ,, | శ్రీ సైదా మధుసూదనరావు, సైదా ఇంజనీరింగు కంపెని, నెల్లూరు. |
| 15-10-80 | ,, | ,, | శ్రీమతి గంగిశెట్టి అనసూయమ్మ, లక్ష్మీపురం, నెల్లూరు. |
| 16-10-80 | ,, | తెనాలి కుమారి కె. వాణిశ్రీ భాగవతారిణి | శ్రీ వై. విజయకుమార్, East India Tobbaco co. |
| 17-10-80 | ,, | శ్రీ దేగా వెంకటసుబ్బయ్య భాగవతార్ | శ్రీ మెసర్స్ మాగుంట రాఘవరెడ్డి అండ్ సన్స్, నెల్లూరు. |
| 18-10-80 | ,, | శ్రీ ఈశ్వరశర్మ భాగవతార్ | శ్రీ కె. వి. సుబ్బారెడ్డి యం. ఎల్. ఎ. నెల్లూరు. |

★ పూలంగి సేవ ★

| | | | |
|---|---|---|---|
| 12-10-80 | శ్రీ కవమల్లపూరి నారాయణశెట్టి, చిన్నబజారు, నెల్లూరు. | 14-10-80 | శ్రీ వి. శ్రీనివాసులురెడ్డి, విడవలూరు. |
| 16-10-80 | శ్రీ ఎన్. గోపాలరెడ్డి, రామమూర్తినగర్, నెల్లూరు. | 18-10-80 | మెసర్స్ మాగుంట రాఘవరెడ్డి అండ్ సన్స్, నెల్లూరు. |

19-10-80 ఉదయం 11 గంటల నుండి పేదలకు అన్నదానము జరుగును.

— ట్రస్టీలు —

శ్రీ పి. రత్నస్వామి (స్థాపక అధ్యక్షులు) శ్రీ పి. కె. దొరస్వామినాయుడు (ఉపాధ్యక్షుడు) శ్రీ యం. గోపాలనాయర్ (సెక్రటరీ)

శ్రీ కె. శ్రీనివాసులు (మెంబరు) శ్రీ కె. పాండురంగం (మెంబరు) శ్రీ ఆర్ జి. గోవిందరాజులు (మెంబరు) డా॥ వి. సుబ్బరామయ్య (మెంబరు)


Edited Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A P)